నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
శనివారం| 18 అక్టోబరు 2025
పేజీలు 8





రాష్ట్ర మంత్రి టీజీ.భరత్



ఎంపి బైరెడ్డి శబరి



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

# ఇదేనా

- ప్రధాని సభ పై నెటిజన్ల సెటైర్లు
- మంత్రి భరత్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం పై నెటిజన్ల ఆగ్రహం
- స్థానిక ఎమ్మెల్యేకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నిస్తున్న నెటిజన్లు
- ప్రభుత్వ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్‌ను ఎందుకు ఆహ్వానించలేదని మండిపాటు
- స్థానిక నేతలకు మాట్లాడే అవకాశం లేకే స్థానిక సమస్యలు ప్రధాని దృష్టికి వెళ్లలేదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్న ప్రజలు



దేశ ప్రధాని నరేంద్ర మోడీ



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# వోకల్ ఫర్ లోకల్..?

ప్రధాని మోదీ సభలో మాట్లాడేందుకు స్థానిక నేతలకు అవకాశం ఇవ్వకపోవడం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎక్కడి నుండో వచ్చిన వారికి మాట్లాడే అవకాశం ఇచ్చి ఇక్కడి వారికి ఎందుకు ఇవ్వలేదంటూ నెటిజన్లు సోషియల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పయ్యావుల మాట్లాడేందుకు అవకాశం ఎందుకు ఇచ్చారు? టి.జి.భరత్ స్వాగతోపన్యాసం చేస్తారని చెప్పినా ఎందుకు మార్చారు? నంద్యాల ఎంపి బైరెడ్డి శబరికి మాట్లాడే అవకాశం ఎందుకు ఇవ్వలేదు..?లోకల్ ఎమ్మెల్యే గౌరు చరితతో ఎందుకు మాట్లాడనివ్వలేదు? స్థానిక సర్పంచ్‌ను ఎందుకు ఆహ్వానించలేదు? ప్రభుత్వ కార్యక్రమానికి సర్పంచ్‌ను పిలవడం ఎలా మరచిపోయారు? అంటూ నెటిజన్లు ఇప్పుడు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో

సూపర్ జీఎస్టీ-సూపర్ సక్సెస్ పేరుతో గురువారం కర్నూలులో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బహిరంగసభ సూపర్ సక్సెస్ అయ్యింది. భారత ప్రధాని నరేంద్రమోదీ ఈ సభకు హాజరయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి లక్షలాదిగా జనం హాజరయ్యారు. గవర్నర్ అబ్దుల్‌నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ సభకు హాజరయ్యారు. వోకల్ ఫర్ లోకల్ అంటూ స్వదేశీ వస్తువులను, స్థానికంగా ఉత్పత్తి అయ్యే వస్తువులను కొనుగోలు చేయాలంటూ ప్రధాని నరేంద్రమోదీ చేసిన విజ్ఞప్తి సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ అవుతోంది. వోకల్ ఫర్ లోకల్ నినాదాన్నే ఆయుధంగా మలుచుకున్న కొందరు సామాజిక మాధ్యమాల్లో ఇంత మంది పెద్దలు పాల్గొన్న సభలో స్థానిక నేతలను ఎందుకు మాట్లాడనివ్వలేదంటూ ప్రశ్నిస్తున్నారు.కర్నూలు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పరిశ్రమల మంత్రి టి.జి.భరత్‌చే కాకుండా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో స్వాగతోపన్యాసం ఇప్పించడమేంటని? సోషియల్‌మీడియాలోనిలదీస్తున్నారు. ప్రధాని మినిట్ టు మినిట్ కార్యక్రమంలో టి.జి. భరత్ స్వాగతోపన్యాసం చేస్తారని ప్రకటించినా ఆ తర్వాత పయ్యావులతో మాట్లాడించారెందుకు?

మిగతా 2లో

### గడ్డ నాణ్యతతో
## రైతులకు అధిక లాభం

- ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాతనే కోత జరిగేలా పర్యవేక్షించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాతనే కోత జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి వ్యవసాయ, అనుబంధ శాఖల

మిగతా 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

### మాజీ ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకున్న
## టీడీపీ వర్గీయులు




**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పర్యటనను కృష్ణగిరి మండలంలోని చిట్యాల గ్రామ టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు.కోటి సంతకాల సేకరణలో భాగంగా మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పర్యటించారు.వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాన్వాయి పై టీడీపీ నాయకులు

మిగతా 2లో

### డబల్ ఇంజన్ సర్కార్ మాటల్లో కాదు..
## చేతల్లో చూపించే ప్రభుత్వం

- మోడీ సభకు ప్రజలు స్వతహాగా రావడం సంతోషం
- సభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్

2లో



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

### ఉరి వేసుకొని
## యువరైతు ఆత్మహత్య



రాఘవేంద్ర ( ఫైల్ ఫోటో )

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణం వెంకటాపురం కాలనీకు చెందిన రాఘవేంద్ర(42) శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకొని

మిగతా 2లో

## కర్నూలును అభివృద్ధి చేసి చూపిస్తా

- ప్రధాని పర్యటనతో చాలా మార్పులు వస్తాయి
- ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు భారీగా పరిశ్రమలు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ప్రధాని నరేంద్ర మోదీ జిల్లా పర్యటనకు ముందు, ఆ తర్వాత కర్నూలు నగర అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ చెప్పారు. శుక్రవారం కల్లూరు వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ పరిధిలో నూతనంగా నిర్మించిన టీజీ లక్ష్మి వెంకటేష్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. కోటిన్నర రూపాయలతో నిర్మించిన ఈ భవనానికి రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్ కోటి రూపాయల విరాళాన్ని ఇచ్చారు. కోటిన్నర రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ భవనానికి

మిగతా 2లో




మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

## మహాత్మాగాంధీ అందరివాడు

- ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పించారు
- వారిని ఆర్యవైశ్యులకే పరిమితం చేయకండి
- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ బ్యూరో :** దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చేందుకు సర్వస్వాన్ని త్యాగం చేసిన మహాత్మాగాంధీ, ప్రత్యేక తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు కేవలం ఆర్యవైశ్యుల కోసమే త్యాగాలు చేయలేదని, వారిద్దరూ అందరి వారని,

మిగతా 2లో




టీజీ లక్ష్మి వెంకటేష్ వాసవి భవనాన్ని ప్రారంభిస్తున్న టీజీ వెంకటేష్, మంత్రి భరత్

సూర్య
www.suryaa.com
శనివారం | 18 అక్టోబరు 2025

# ఇదేనా వోకల్ ఫర్ లోకల్..?

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నలు వేస్తున్నారు. స్థానికనేతలు మీకు ఎందుకు కనిపించలేదని? ట్రోల్ చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. ప్రధాని మోదీ సభకు కర్నూలు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో జనాన్ని తరలించడంలో భరత్ కీలకపాత్ర పోషించినా, జీఎస్టీ ప్రాక్టీషనర్లు, జీఎస్టీ ట్యాక్స్ పేయర్లు పెద్ద సంఖ్యలో హాజరు అవడం వెనక టి.జి.భరత్ కృషి ఉన్నా ఆయనకు ప్రధాని సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రధాని సభా వేదిక ఉన్న ఓర్వకల్లు మండలం పాణ్యం నియోజకవర్గ పరిధిలో ఉండగా, ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితను కూడా మాట్లాడనివ్వకపోవడాన్ని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. వోకల్ ఫర్ లోకల్ ఇక్కడ పనికి రాదా? అని నిలదీస్తున్నారు. స్థానిక నేతలైన వీరిద్దరికీ మాట్లాడనివ్వకపోవడంతోనే ఇక్కడి సమస్యలను ప్రధాని మోదీకి వివరించే అవకాశం లేకుండా పోయిందని వారు మండిపడుతున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్‌కు పిలుపు లేకపోవడాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. ప్రధానితో పాటు రాష్ట్రాధినేతలంతా పాల్గొన్న సమావేశానికి సర్పంచ్‌ను ఎలా మరిచిపోయారని నెటిజన్లు నిలదీస్తున్నారు. ఇక్కడ వోకల్ ఫర్ లోకల్ కనిపించలేదా? అని నిలదీస్తున్నారు. ఈ మూడు అంశాలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశలయ్యాయి. ప్రధాని కార్యక్రమాల షెడ్యూల్‌లో మంత్రి టి.జి.భరత్ స్వాగతోపన్యాసం చేస్తారని పేర్కొన్నా చివరి క్షణంలో ఎందుకు మార్పు చేశారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కర్నూలు సభలో పయ్యావుల మాట్లాడడంపై నెటిజన్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. స్థానిక నేతలు మాట్లాడే అవకాశం లేకనే ప్రధానికి ఇక్కడి సమస్యలు తెలియజేసే అవకాశం లేకుండా పోయిందని వారు అభిప్రాయపడుతున్నారు.

# గడ్డ నాణ్యతతో రైతులకు అధిక లాభం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖరీఫ్ సీజన్‌లో వేసిన ఉల్లి పంటకు సంబంధించి గ్రామాల వారిగా పంట కోత షెడ్యూల్, వాటిని మార్కెటింగ్ చేసే విధానంపై అలాగే రబీ సీజన్‌లో వేసే పంటల ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉల్లి పంటను 110–120 రోజుల దాటిన తర్వాతే పంట కోత తీసేవిధంగా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పర్యవేక్షించాలన్నారు. కోత కోసిన వెంటనే మార్కెట్‌కి తీసుకొని రాకుండా ఉల్లిని పొలంలో బాగా ఆరబెట్టడం వలన గడ్డల నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఇలా చేయడం ద్వారా గడ్డ నాణ్యతతో పాటు రైతులకు అధిక ఆదాయం వస్తుందని సూచించారు. నీటి వనరుల కింద సాగు అయ్యే పంటలను డ్రిప్ ఇరిగేషన్ పెట్టించే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పంట నమోదు సక్రమంగా జరగాలని, ప్రతి రైతుతో క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా మీటింగ్‌కు హాజరైన నేషనల్ హార్టికల్చర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధికారి శరవణన్, ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్త దీపిక రెడ్డి, నంద్యాల జిల్లా ఉద్యాన అధికారిలు రాబోయే కాలంలో ఉల్లి పంటపై చేపట్టవలసిన సాంకేతిక పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకున్న టీడీపీ వర్గీయులు

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకోవడంతో వైసీపీ వర్గీయులు టీడీపీ వర్గీయుల మధ్య వివాదం చెలరేగింది.వివాదం కాస్త ఘర్షణకు దారి తీయడంతో ఎస్సై జి.కృష్ణమూర్తి ,పోలీసులు తీవ్రంగా శ్రమించి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘర్షణలో కృష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి కారు అద్దాలు ధ్వంసమైయ్యాయి.విషయం తెలుసుకున్న వెల్దుర్తి సిఐ మధుసూధన్‌రావు,వెల్దుర్తి ఎస్సై అశోక్ సంఘటనాస్థలానికి తరలివెళ్లి పరిస్థితిని పర్యవేక్షించి టీడీ పీ ,వైసీపీ నాయకులను అక్కడి నుండి పంపించేశారు.

# మహాత్మాగాంధీ అందరివాడు

(మొదటి పేజీ తరువాయి)

వారిని కేవలం ఆర్యవైశ్యులకే పరిమితం చేయవద్దని రాజ్యసభ మాజీ సభ్యుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త టి.జి.వెంకటేష్ కోరారు. శుక్రవారం కల్లూరు పరిధిలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ పరిధిలో నూతనంగా కోటిన్నర రూపాయల ఖర్చుతో నిర్మించిన నూతన వసతి భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వారిద్దరి విగ్రహాలకు అందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించేలా చూడాలని, కులానికి పరిమితం చేయరాదని ఆయన సూచించారు. వారి వల్ల ఆర్యవైశ్యులకే లాభం జరగలేదని గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు. దివంగత కొణిజేటి రోశయ్య ఆర్యవైశ్యుల ప్రతినిధిగా ఉన్నారని ఆయన అన్నారు. రాజకీయాల్లో ఉంటూనే ఆర్యవైశ్యులకు అండగా నిలిచే వారని, తమ కుటుంబం ఆయనలాగే అండగా ఉంటూనే ఆర్థికంగా కూడా సహాయసహకారాలు అందిస్తోందని టి.జి.వెంకటేష్ చెప్పారు. తన కుమారుడు భరత్ మంత్రిగా కర్నూలు జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని, అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. అభివృద్ధి చేసేందుకు, సేవ చేసేందుకు కూడా రాజ్యాధికారం అవసరమని ఆయన చెప్పారు. కర్నూలు నగరంలో ఆర్యవైశ్య ఆడపిల్లల కోసం ఒక వసతిగృహం, వాసవీ సత్ర సముదాయాల కమిటీచే మగపిల్లల కోసం వసతి గృహం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా టి.జి.వెంకటేష్, టి.జి.భరత్, ఆయన సతీమణి టి.జి శిల్పను వేద పండితులు ఆశీర్వదించారు. ఆ తర్వాత ఆలయ చైర్మన్ చిలుముకూరు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణమూర్తి, భవన నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనిచ్చిన దాతల కుటుంబాలను టి.జి.వెంకటేష్ శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త టి.జి. శివరాజు, వాసవీ సత్ర సముదాయాల అఖిల భారత కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య, మల్లికార్జున ఫర్నీచర్ అధినేత ఎన్.రాజగోపాల్, క్రెడాయి చైర్మన్ గోరంట్ల రమణ, జవహర్‌బాబు, గుండా నాగేశ్వరరావు, అవోపా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ ఇంజన్ సర్కార్ మాటల్లో కాదు..చేతల్లో చూపించే ప్రభుత్వం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** డబల్ ఇంజన్ సర్కార్ అంటే మాటలు కాదు..చేతల్లో చేసి చూపించే ప్రభుత్వమని..ఒక ప్రాంతాన్ని కాదు అన్ని ప్రాంతాలను సమపాలుగా అభివృద్ధి చేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి టీజీ భరత్‌లు అన్నారు. శుక్రవారం నగరంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన శ్రేణులు ఏర్పాటు చేసిన సమావేశానికి టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా జర్నలిస్టులు ఎంతో ఎనర్జిటిక్ అని అన్నారు. ఇక్కడి నుండి ప్రధానమంత్రి పర్యటనను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే, అధ్యక్షులు అంతా కలిసికట్టుగా చేసిన ప్రయత్నం ఎంతో విజయవంతమైందన్నారు. ప్రధాని సభకు సూపర్ జిఎస్‌టి అని నామకరణం చేసి పెట్టుకున్నామో సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో కర్నూలులో జరిగిన మహా సభ ఘన విజయంగా ముగియడంతో ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ సభకు జన సమీకరణ ఇంతగా చేయడం నిజంగా మర్చిపోలేమన్నారు. ప్రజలు స్వతహాగా రావడం, పరిస్థితులు అనుకూలంగా ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సభ సందర్భంగా రూ.13,700కోట్ల పెట్టుబడులు మనం సాధించుకున్నామన్నారు. ఇప్పటికే రూ.10వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయని అలాగే ఇప్పుడు కూడా ఈ పెట్టుబడులు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. విశాఖపట్నం డేటా హబ్‌గా చేయబోతున్నారని అన్నారు. వైసిపి వైఖరి మొదటి నుండి వ్యతిరేకంగానే ఉంటుందని అది ఎన్నికల సమయంలో చేస్తే బాగుంటుందన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డు తగలడం సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం ప్రజలకు వ్యతిరేకంగా దానిని మలచడం, ప్రజలను మభ్య పెట్టడానికి వాళ్లని దృష్టిని మరల్చడానికి సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుతానికి మెడికల్ కాలేజీలకు సంబంధించి కూడా వారి తప్పుడు ప్రచారాలు, అపద్దపు ప్రచారాలు కొనసాగుతూనే ఉన్నాయని తెలియజేశారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ జీఎస్‌టి మహాసభ సక్సెస్ మాటల్లో చెప్పలేమని, ప్రధాని నరేంద్రమోడీ, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను చూడడానికి తరలివచ్చిన కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని మోడీ ద్వారా కర్నూలు ఖ్యాతి ప్రపంచానికి వ్యాపించిందన్నారు. ఆ ఘనత కర్నూలుకు లభించడం మన అదృష్టమన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవడం ఇందులో ముఖ్యపాత్ర పోషించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతా ఒక పద్దతి ప్రకారం జరగడం చాలా ఆనందదాయకమన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ ప్రపంచమంతా కర్నూలుపైనే దృష్టి పెట్టడం కర్నూలు రూపురేఖలు కచ్చితంగా మారే అవకాశాలు చాలా ఉన్నాయని తెలియజేశారు. ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఇండస్ట్రియల్ హబ్‌గా ఈ ప్రాంతం రూపురేఖలు మారుతున్నాయన్నారు. దీంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి అనుకున్న స్థాయిలో ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు నాగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలును అభివృద్ధి చేసి చూపిస్తా

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన ధనాన్ని విరాళాల రూపంలో సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తనను గెలిపించి అవకాశం ఇచ్చారని, కర్నూలును అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. వ్యక్తిగతంగా తమ కుటుంబం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటోందని, ఆర్థికంగా చేయూతనిస్తోందని, అయితే రాజ్యాధికార పదవుల్లో ఉంటే మరింత సేవ చేసే అవకాశం వస్తుందని మంత్రి భరత్ చెప్పారు. రాజకీయాల్లోకి రావాలని ఆర్యవైశ్య యువకులకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి వర్గంలో మంత్రిగా కర్నూలును అభివృద్ధి చేసేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని ఆయన చెప్పారు. ప్రధాని రాకతో కర్నూలు నగరంలో చాలా మార్పులు వస్తాయని ఆయన చెప్పారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు కోట్లాది రూపాయల పరిశ్రమలు వస్తాయని ఆయన చెప్పారు. మోదీ సభకు ఎంత మంది వచ్చారని ప్రశ్నించిన ఆయన సింహభాగం సభ్యులు హాజరైనట్లు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులను మించిన వారు లేరని ఆయన అన్నారు. సంపాదించిన ధనంలో కొంతైనా సామాజిక సేవకు కేటాయించే గుణం ఆర్యవైశ్యులకు ఉందని, ఎక్కడ ఎలాంటి అవసరమున్నా ఆర్యవైశ్యులు ఎక్కడున్నారో తెలుసుకుని వారి వద్ద నుండి సహాయం తీసుకోవడం సమాజానికి అలవాటేనని ఆయన అన్నారు. కర్నూలులో తాము ప్రారంభించిన ఆర్యవైశ్య వనభోజన కార్యక్రమం ఇప్పుడు రాష్ట్రంలో పలు చోట్ల జరుగుతోందని ఆయన చెప్పారు. అన్ని సంఘాలు ఐక్యంగా ఒకే గొడుగు కింద వనభోజన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ ఏడాది కార్తీక మాసంలో కూడా ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తామని, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరయ్యేలా చూడాలని ఆయన కోరారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గావాయిపై దాడి దారుణం

**– స్వతంత్ర ధర్యాప్తు చేయాలి– ఎమ్మార్పిఎస్ డిమాండ్**




**ఆస్పరి, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ బిఆర్ గవాయ్‌పై దాడి దారుణమని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు, దేవనకొండ మండల ఇంచార్జీ చిన్న సంజన్న మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు.ఎంఎస్‌పి మండల అధ్యక్షులు చిగిలి రామాంజనేయులు చిన్న సంజన్న మాదిగల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చిన్న సంజన్న మాదిగ మాట్లాడుతూ, చీఫ్ జస్టీస్ మీద దాడి దారుణమని, ఈ దాడి ప్రజాసామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు జస్టీస్ బి.జార్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడ శిక్షలు పడేలా ధర్యాప్తు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని కోరారు. అనంతరం వారు తహశీల్దార్ రామేశ్వరరెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు పులి కరుణాకర్, బిటేక్ వీరభద్ర, ఎల్లప్ప, నరసన్న, నాగరాజు, మహానంది, నల్లన్న, నాగేష్, హుసేని, తురువగల్లు నాగరాజు, వలమన్న, పరుశురాముడు, హాలిగే రామాంజనేయులు మాదిగలు తదితర గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పిఎస్, ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువరైతు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. వివరా లు ఇలా ఉన్నాయి.. రైతు రాఘవేంద్ర దాదాపు రెండు ఎకరాల్లో ఉల్లి, మిరప పంటను సాగు చేశాడు. పంట కోతకు వచ్చే సరికి అకాల వర్షాలు, మరో పక్క ఉల్లికి గిట్టుబాటు ధర లేక, పంట సాగుకోసం తెచ్చిన అప్పులు, వాటికి వడ్డీలు పెరగడంతో రైతు రాఘవేంద్ర మానసికంగా కుంగిపోయాడు. ఇంట్లో ఎవరి లేని సమయంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. రాఘవేంద్రకు భార్య మల్లేశ్వరి, ఒక కొడుకు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# అవుకులో శనగ విత్తనాల పంపిణీ




**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలానికి 1200 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా శుక్రవారం తెలిపారు. క్వింటా ధర 7850 రూపాయలు సబ్సీడీ ధర 1950 రూపాయలు పోను రైతులు క్వింటాకి 5850 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. సబ్సీడీ శనగలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు చెన్నంపల్లె గ్రామంలో శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. శనగ విత్తనాలను విత్తన శుద్ధి ట్రైకొడెర్మ విరిడిని 10 గ్రా ఒక కేజి విత్తనానికి కలిపి విత్తుకోవాలన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్



మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని కోర్టు కాంపౌండ్‌లో న్యాయ సేవా సదన్‌లో శుక్రవారం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ బి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ధి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు, పరిష్కారం మొదలగు అంశాలను వివరించామన్నారు. అలాగే ఎన్ని కేసులలో బేల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకుని వాటిని ఏ విధంగా పరిష్కరించాలి అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచనలు పాల్గొన్నారు.

## రాజవర్ధన్ రెడ్డి స్మారక వాలీబాల్ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దస్తగిరి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాజవర్ధన్ రెడ్డి స్మారక వాలీబాల్ పోటీలు శుక్రవారం బి క్యాంపులోని సిల్వర్ జూబ్లీ కళాశాల క్రీడా ప్రాంగణంలో యువ నాయకుడు గౌతమ్ రెడ్డి అధ్యక్షతన అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బి దస్తగిరి హాజరై మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను పక్కనపెట్టి పోటీలలో పాల్గొనడమే ప్రధాన ధ్యేయంగా ఉండాలని పిలుపునిచ్చారు. కోడుమూరు సిఐ తబ్రేశ్ మాట్లాడుతూ పోటీలలో 25జట్లు పాల్గొనడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర వాలీబాల్ పోటీలను భవిష్యత్తులో కోడుమూరులో నిర్వహిస్తే తమవంతు సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ శిక్షకులు రవితేజ, రాజేష్, రాంబాబు, విష్ణు, యువసేన నాయకులు ఉమా మహేశ్వర్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ చేపట్టిన వైసిపి నాయకులు



సంతకాల సేకరణ చూపుతున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని కల్లూరు అర్బన్ 37వ వార్డులో వైసిపి నాయకులు శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్పొరేటర్లు, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు



తీవ్రంగా గాయపడ్డ ఉపాధ్యాయుడు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని మద్దూరుమెట్ట సమీపంలో బైకు నుంచి క్రిందపడి ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని మద్దూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రవిశంకర్ రెడ్డి పాఠశాలకు ద్విచక్ర వాహనం మీద చాగలమర్రి నుండి మద్దూరుకు వెళుతుండగా గ్రామ సమీపంలోని సర్వీస్ రోడ్డు పై తల తిరిగి బైకు అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఉపాధ్యాయుడుని టోల్ ప్లాజా అంబులెన్స్ లో స్థానిక కేరళ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు వైద్యశాలకు తరలించారు.

## జీఎస్టీపై అవగాహన ర్యాలీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాల వారి కోసం తగ్గించిన జీఎస్టీపై బనగానపల్లె ఎంపిడిఒ బాలాంజనేయులు, ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి, నాగరాజు ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణ పురవీధుల్లో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఎన్.డి.ఎ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి సంస్కరణలను తీసుకొచ్చిందని వారు తెలిపారు. జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. రవాణా లాజిస్టిక్ రంగాలలో వాహనాల కొనుగోలు రేటు తగ్గడంతోపాటు నిర్వహణ ఖర్చులు కూడా తగ్గినట్లు వారు తెలియజేశారు. అంతేకాక పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని వారు తెలియజేయడం జరిగింది.



## వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం




సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని ఏదైనా ఉంటే బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అనవసరంగా ఇలాంటి వాటిని రాజకీయం చేయొద్దని ఏపి రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, చాగలమర్రి మండలం కన్వీనర్ కరిమద్దెల నరసింహారెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, పడకండ్ల టిడిపి నాయకులు బద్రి సుధాకర్ రెడ్డిలు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ వెల్త్ అండ్ హెల్త్ పేరుతో ప్రజలను నమ్మించి మోసగించిన రాజారెడ్డి, మహేష్ రెడ్డి, వీరారెడ్డి వీరందరూ నాలుగు సంవత్సరాల నుండి ఈ కంపెనీ పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పుడు రీసెంట్ గా డబ్బులు పడకపోవడంతో ప్రజలందరూ బయటకు వచ్చి ధర్నాకు దిగారన్నారు. గత రెండు నెలల క్రితం అనంతపూర్ లో వీరారెడ్డి పై కేసు నమోదు కాగా ఆళ్లగడ్డ డిఎస్పి విచారించగా ఇదే దొర్నిపాడు గ్రామానికి చెందిన ప్రజలు ఆయన దేవుడు మాకు ఎటువంటి ఇబ్బంది లేదు అంటూ తీసుకొని వెళ్లి మళ్లీ అప్పటినుంచి రెండు నెలల్లోనే 300 మందికి పైగా డబ్బులు కట్టించడం జరిగిందన్నారు. అదేరోజు డిఎస్పి ఇలాంటి మాయ మాటలు నమ్మవద్దని చెప్పగా ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. వైసిపి నాయకులు మహేష్ రెడ్డి టీడీపీలో ఉన్నారంటూ అంటున్నారు మరి వీరారెడ్డి రాజారెడ్డి వైసీపీలో లేరా ఈరోజు మహేశ్వర్ రెడ్డి సభ్యత్వం, పార్టీ నుంచి రాజీనామా చేయించడం జరిగిందన్నారు. మరి మీరెందుకు వైసీపీ నుంచి వారిని రాజీనామాలు చేపించలేకపోతున్నారన్నారు. మీరు నిజా నిజాలు నిరూపిస్తే మా ఎమ్మెల్యే పార్టీ నుంచి రాజీనామా కైనా సిద్ధంగా ఉన్నారని, మీరు నిరూపించలేక పోతే కచ్చితంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు క్షమాపణ చెప్పాలన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలంటూ మాట్లాడుతున్నారు మీరు అక్కడికి వెళ్లి ఎందుకు పరామర్శించడం లేదన్నారు.మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజల మనిషి అని, మీరు మాట్లాడిన ప్రతి మాట అవాస్తవమేనని తెలియజేశారు.

## సంతకాలతో కూటమికి బుద్ధి చెబుదాం..



సంతకాలు చేస్తున్న ఎమ్మెల్యే,కార్యకర్తలు

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి పాలనకు నిరసనగా వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి బాసటగా ఉంటూ కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుదామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు.మెడికల్ కాలేజీలను పిపిపి విధానాన్ని రద్దు చేయాలని కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక వైకాపా కార్యాలయంలో కన్వీనర్ కిట్టుతో కలిసి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సామాన్య ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయి కుంగిపోతున్నారని ఆవేధనను వ్యక్తం చేశారు.పాలనపై వ్యతిరేకిస్తున్న సామాన్య ప్రజలను అణచివేస్తున్నారని ఇదేనా వారు చెబుతున్న కూటమి పాలన విధానం అని ప్రశ్నించారు.సామాన్య పేద విద్యార్థులకు డాక్టర్ చదవాలన్న కోరికల్ని కూటమి ప్రభుత్వం అంతమొందించాలనే ఉద్దేశ్యంతోనే మెడికల్ కాలేజీలకు పిపిపి విధానం ప్రవేశ పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.రానున్న స్థానిక ఎన్నికలలో ప్రజల తిరుగుబాటును చూస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందనాతి రంగన్న,నారాయణ,వడ్ల మల్లి,కబీర్ దాస్,పెనుమాడ రామాంజనేయులు,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న.. నీ ఆశయాలు మరువం.!

**-మండల టిడిపి కన్వీనర్ చంద్రశేఖర్**

**-మండలంలో ఘనంగా కీర్తిశేషులు రాజ వర్ధన్ రెడ్డి 47వ జయంతి వేడుక**



**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో టిడిపి నాయకులు కీర్తిశేషులు రాజ వర్ధన్ రెడ్డి 47వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం మండలంలో ఎన్టీఆర్ పార్కు నందు టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మంచి మనసున్న నాయకుడు రాజవర్ధన్ రెడ్డి అన్న కార్యకర్తలకు అభిమానులకు ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆపదలో ఉన్న ఎంతో మంది అభాగ్యులను ఆదుకున్న నాయకుడు ఎన్నో కార్మిక సంఘాల కుటుంబాలకు ఆర్థికంగా,సామాజికంగా చేయూతనందించి భరోసా ఇచ్చిన నాయకుడని అలాంటి నాయకుడు మనమధ్యలో ల్ లేకపోవడం బాధాకరమని మండల కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. రాజ వర్ధన్ రెడ్డి లాంటి నాయకుడు మన మధ్యలో లేకపోయినా ఆయన జ్ఞాపకాలుఎప్పుడూ మనతోనే ఉంటాయాని,ఆయన ఆశయాలను, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అదేవిధంగా నాయకుడు డి.విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయుటకు కృషి చేస్తామని సహకర సంఘ చైర్మన్ చిన్నతిమ్మప్ప అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ చంద్రశేఖర్, సహకార సంఘం చైర్మన్ చిన్న తిమ్మప్ప అమర్నాథ్,ధనుంజయ్,బాలాజీ వెంకటేష్,భీమన్న,నాగరాజు, మీసేవ రామకృష్ణ,మరియు టిడిపి నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**– ఎంఆర్‌పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఎంఆర్‌పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ అన్నారు. శుక్రవారం మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఇన్‌చార్జి, జాతీయ నాయకుడు మున్నంగి మాదిగ సూచనల మేరకు మండల కేంద్రంలో క్వార్టర్స్ నుంచి కర్నూలు కేజీ రోడ్డు వరకు నిరసన ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సరళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజ్జి మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీన ఓ కేసులో తీర్పు సమయంలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై చెప్పుతో దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని, స్వతంత్ర దర్యాప్తులో సుప్రీం కోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ దళితుడు కావడంతోనే దాడి చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హనోక్ మాదిగ, వివిధ గ్రామాల నుంచి ఎంఆర్‌పీఎస్ నాయకులు, ఎంఎస్‌పీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

# చంద్రబాబు చరిత్ర హీనులుగా మిగిలిపోతాడు

**ః– వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వి మోహన్ రెడ్డి**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తే చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు కర్నూలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసాలపై ప్రజలను చైతన్యం చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం కాకుండా కోటి సంతకాల సేకరణకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెదేపా నేతలు, మంత్రి నారా లోకేష్ పిపిపి విధానంతో రూ.10వేల కోట్ల విలువైన 12ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు బినామీలను పెట్టి దోచుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కోటి సంతకాల సేకరణ చేపట్టామని త్వరలోనే రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకుండా అడ్డుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వి విజయ మనోహరి, నగర అధ్యక్షులు అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్వి మోహన్ రెడ్డి

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

భారతదేశ ప్రముఖుల చిత్రపటాలను బహుమతిగా అందజేసిన ప్రధానోపాధ్యాయులు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి ప్రభుత్వ బాలికలఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో అయ్యా పాఠశాల ప్రధానోపాధ్యా యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికగా నాతోనే మార్పు అనే అంశంపై, అంతర్జాతీయ బాలిక దినోత్సవం గురించి, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శివలక్ష్మి, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న కుమారి చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థి నులకు దేశభక్తి గల ప్రముఖ నాయకుల చిత్రపటాలను,పుస్తకాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలిపారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన అనేక ఆరోగ్య సంబంధమైన ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అలా చేసిన వారికి, పెద్దలకు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. లైంగిక వేధింపులకు గురైతే ఫోక్సో ఆక్ట్ ద్వారాచట్టం శిక్ష విధిస్తుందన్నారు. ఎవరైనా వేధిస్తే ఎదిరించాలన్నారు.వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు , జిఎంఎస్‌కేలు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో మేలు

**– నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. శుక్రవారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో రామకృష్ణారెడ్డికి రూ.25 వేల చెక్కు, గుమ్మడాపురంలో సురేంద్రగౌడ్‌కు రూ.1.53 లక్షలు, నందికుంటలో పద్మావతికి రూ.84,928 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వారి కుటుంబానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఎవరైనా గ్రామాలలో ప్రైవేటు వైద్య శాలలో వైద్యం చేయించుకున్న నిరుపేద రోగులు ఉంటే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం ముసలమడుగులోని రామకృష్ణారెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, మాజీ కన్వీనర్ నారపురెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, పలసాని మహేశ్వరరెడ్డి, టీడీపీనాయకులు శివారెడ్డి, రామకృష్ణారెడ్డి,జహరుల్లా, స్వామిరెడ్డి,మల్లయ్య, పాల్గొన్నారు.



గుమ్మడాపురంలో చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్త

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బేతంచెర్ల పట్టణ యువకులు



కాంగ్రెస్ పార్టీలో చేరిన బేతంచెర్ల పట్టణ యువకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో శుక్రవారం బేతంచెర్ల పట్టణానికి చెందిన కొందరు యువకులు పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమని నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మినారాయణయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి బీజేపి సిద్ధాంతాలు ప్రమాదకరమని, ప్రధాని మోది పర్యటన వలన రాయలసీమకు ఒరిగిందేమిలేదన్నారు. బీజేపి పాలనలో దళితులకు, గిరిజనులకు, బహుజనులకు, మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బేతంచెర్ల పట్టణానికి చెందిన షాషావలి, ముస్తాక్, మొహిద్దీన్, రహీంలు చేరారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం సమన్వయకర్త, న్యాయవాది డాక్టర గార్లపాటి మద్దులేటిస్వామి, డిసిసి ఉపాధ్యక్షులు, న్యాయవాది ఉన్నిగొర్ల జనార్ధన్, నాయకులు హెచ్. బాలస్వామి, సంజీవ్‌కుమార్, ధోని రామాంజినేయులు, రజాక్, బోయ రమణ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన కె.హేమసుందర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ః** ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా, సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి విచ్చేసిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదిని బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నందు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదిని కలిశారు. అనంతరం హేమసుందర్‌రెడ్డికి ప్రధానమంత్రి కరచాలనం చేసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేసినందుకుగాను కొత్తకోట హేమసుందర్‌రెడ్డి ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## పద్మశాలియ నిత్య అన్నదాన సత్రం నూతన అధ్యక్షునిగా ఎర్రనాగు పద్మనాభుడు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీ అహోబిల అఖిల భారత పద్మశాలీయ నిత్య అన్నదాన సత్రము నూతన అధ్యక్షునిగా యర్రనాగు పద్మనాభుడు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసినారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది.ప్రధాన కార్యదర్శిగా కోటా రామయ్య, కోశాధికారిగా బర్రెంకల మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా సేపూరి మద్దిలేటి, అవ్వరు బాలాజీ,సేపూరి సుబ్బరామయ్య,రంగ పినాక పాణి లు ప్రమాణ స్వీకారం చేశారు. వీరు మూడు సంవత్సరాల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన వారందరూ అహోబిల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు వీరందరినీ వేదమంత్రాలతో ఆశీర్వదించారు.



పద్మశాలియ నిత్య అన్నదాన సత్రం కార్యవర్గం

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన శ్రీ శాంతినికేతన్ విద్యార్థులు

**-కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు**

**-రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించిన విద్యార్థులను అభినందించిన స్కూల్ ఛైర్మెన్ సుధాకర్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటుతూ గర్వించదగిన ఫలితాలను సాధించారు. ఇటీవల నిర్వహి ంచిన కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (కె–స్యాట్) లో ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం విశేషం. 7వ తరగతి విద్యార్థి ఎన్. కార్తిక్ రాష్ట్రస్థాయి 2వ ర్యాంక్, 10వ తరగతి విద్యార్థి డి. పవన్ కుమార్ రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ సుధాకర్ ప్రతిభావంతులైన విద్యార్థుల కు మెడల్, మొమెంటోతో పాటు నగదు బహుమతులు అందజేశా రు.ఎన్. కార్తిక్‌కు 2000 రూపాయల నగదు బహుమతి,డి. పవన్ కుమార్‌కు 1000 రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐటి ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ రామకృష్ణ ప్రత్యేక అతి థిగా పాల్గొన్నారు. స్కూల్ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ "ఈ విజ యాలు తమ పాఠశాలకు గర్వకారణమని, విద్యార్థుల కృషి, తల్లిదం డ్రుల ప్రోత్సాహం, ఐఐటి ఫౌండేషన్ సిబ్బంది మార్గదర్శకత్వం కలగలిపిన ఫలితమే ఈ విజయం" అని అన్నారు.

## పిజిఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం తగదు..-తహశీల్దార్

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు తశీల్దార్ వెంకటలక్ష్మిసూచించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంనందు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన తహసిల్దార్ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టారు. అందులో భాగంగా గ్రామాలలో భూ సంబంధిత సమస్యలను జాయింట్ ఏల్ పిఎం, రీ సర్వేసమస్యల దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం విడాలని గ్రామ సర్వేలకు విఆర్వోలకు ఆదేశించారు. ప్రజలను సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని సత్వరమే పరిష్కరించాలని తశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి, మండల సర్వేయర్ నాగభూషణం,ఆయాగ్రామవిఆర్వోలు,గ్రామసర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## బి.సి ఇందిరమ్మకు కార్తీకమాస మహోత్సవ ఆహ్వానం



**బనగానపల్లెరూరల్‌న్యూస్ః** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి ఇందిరమ్మను యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థాన ఆలయ ఈ.ఒ పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో కార్తీక మాస మహోత్సవాలకు ఆహ్వానం అందించడం జరిగింది. యాగంటి క్షేత్రంలో ఈ నెల 22వ తేదీ నుండి నవంబరు 20వ తేదీ వరకు కార్తీకమాస మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది నూతన కమిటీ సభ్యులు బి.సి ఇందిరమ్మకు ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, రామశేఖర్, భరతుడు, శంకేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, పాతపాడు శ్రీరాములు, తిరుమలయ్య, రామకృష్ణ, గోపీనాథ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బెస్తల సంక్షేమానికి కృషి చేస్తా..ప్రజావైద్యశాల మల్లికార్జున

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** బెస్తల సంక్షేమానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ మరియు నంద్యాల జిల్లా టిడిపి బీసిసెల్ అధ్యక్షులు బెస్త మల్లికార్జున అన్నారు. శుక్రవారం విధి నిర్వహణలో భాగంగా కార్పోరేషన్ డెవలప్‌మెంట్ కోసం జరిగిన తొలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌తో సహ డైరెక్టర్స్ పరిచయ కార్యక్రమం మరియు ప్రమాణస్వీకారం ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.



ఏపి బెస్త కార్పోరేషన్ చైర్మన్‌తో కార్పోరేషన్ డైరెక్టర్లు

## పీఎం సభ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు..టీడీపీ నాయకులు



మాట్లాడుతున్న టీడీపీ మండల నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభను విజయవంతం చేసిన ఎమ్మిగనూరు ప్రజలకు టీడీపీ మండల కన్వీనర్ కృతజ్ఞతలు కె.టి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడబండ సురేష్, బనవాసి అయ్యలప్ప ,మండల కార్యదర్శి డీలర్ ఈరన్న , స్టోర్స్ డైరెక్టర్ సోగనూర్ రాఘవేంద్రలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో 54 ఆర్టీసీ బస్సులు, 30 బొలెరోలు, 150 బైకులతో దాదాపు ఎమ్మిగనూరు మండలం తరపున 3700 మంది భారీగా బయలుదేరిఈ భారీ బహిరంగ సభను హాజరు కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు చెన్నాపురం నాగరాజు ,మసీదుపురం రాఘవేంద్ర , పార్లపల్లి అధ్యక్షుడు భీమ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీల ప్రతిభ



విద్యార్థినీలతో హెచ్ఎం, పిఈటి, ఉపాధ్యాయినీలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు క్రీడలలో ప్రతిభ చాటడం సంతోషకరంగా ఉందని పాఠశాల హెచ్ఎం దేవి, పిఈటి జి.విజయలక్ష్మిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 69వ ఎస్‌జిఎఫ్ ఏపి ఇంటర్ డ్రిస్ట్రిక్ట్ ట్రోర్నమెంట్(బాక్సింగ్)లో అద్భుతంగా ప్రదర్శన చేసి పతకాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తేది నుండి 15వ తేది వరకు జరిగిన పోటీలలో మా విద్యార్థినీలు ఎం.అర్చన(బంగారు), ఎస్.కబీహా(బంగారు),కె.దివ్యఅమృత(సిల్వర్), ఎస్.హసీనా(బ్రాంజ్), కె.హేమలత (బ్రాంజ్), ఎం.హారిక(బ్రాంజ్) పతకాలు సాధించారన్నారు. ఇందులో ఎం.అర్చన, ఎస్.కబిహాలు అద్భుత ప్రదర్శనతో ఎస్‌జిఎఫ్ నేషనల్ లెవెల్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు ఎంపికైయ్యారన్నారు. అనంతరం విద్యార్థినీలు సాధించిన విజయానికి శుక్రవారం హెచ్ఎం యు.సరళాదేవి, పిఈటి జి.విజయలక్ష్మిలతో పాటు ఉపాధ్యాయినీలు అభినందించారు.

## బీసీ బాలికల వసతి గృహం ఆకస్మీక తనిఖీ

**అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి**



వసతి గృహాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి టి.ఆంజనేయులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తి బీసి బాలికల వసతి గృహాన్ని అసిస్టెంట్ బీసి వెల్ఫేర్ అధికారి టి.ఆంజనేయులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బీసి వసతిగృహం నందు స్టాక్ రిజిస్టర్, కిచెన్, విద్యార్థుల విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, విద్యార్థుల స్టడీ గదులు, హాస్టల్ ప్రాంగణం అన్నింటినీ ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వసతి గృహం పరిశుభ్రంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులకు మంచి స్కోరు తీసుకొని రావడానికి సూచనలు, సలహాలను ఇస్తూ విద్యార్థులకు ప్రేరణగా ఉపన్యాసించారు. వసతి గృహాన్ని ఉత్తమంగా తీర్చిదిద్ది పరిశుభ్రతను పాటించి విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థినీల ఉత్తమ ఫలితాల కోసం కృషి చేస్తున్న వసతి గృహం అధికారిణీ గిరిజాదేవిని ఆయన ప్రశంసించారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టీస్ బిఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీగా వచ్చి ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు న్యాయవాది రవికుమార్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ దేశంలోని అన్ని వ్యవస్థల్లో అత్యున్నతమైన వ్యవస్థ న్యాయ వ్యవస్థ, సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ బి.ఆర్ గవాయ్‌పై దాడి చేయడం అమానుషమన్నారు. ఈ దాడిని దేశ ప్రజలు సహించరన్నారు. సమగ్రమైన విచారణ జరిపించి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలన్నారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఉద్యమాలుఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం డివిజన్ నాయకులు రంగారెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజ నేయులు, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు రాఘవేంద్ర, రాముడు ఠాగూర్, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మైకేల్ విజయ్ కుమార్, కార్తీక్, సుధాకర్, ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రుద్రవరం టోల్ ప్లాజా ప్రారంభం పై గ్రామస్తులు ఆగ్రహం

**-నేషనల్ హైవే 340 సి పనులు పూర్తి కాకముందే టోల్ ప్లాజా ప్రారంభం**
**-టోల్ వసూళ్లలను అడ్డగించిన గ్రామస్తులు**
**-అధికారులు స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ పిలవని వైనం..**
**-డబ్బులు పడ్డ నిర్మాణాలు కూల్చలేదంటూ ఆరోపణ..**
**-పొలాలకు వెళ్లడానికి దారులన్నీ మూసేశారు..రుద్రవరం గ్రామస్తులు**







**పాములపాడు మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి 340 సి నిర్మాణం పూర్తి కాకముందే రుద్రవరం గ్రామంలోని టోల్ ప్లాజా ప్రారంభించారని నేషనల్ హైవే అధికారులపై టోల్ ప్లాజా గుత్తేదారులపై శుక్రవారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నేషనల్ హైవే 340 సి పనులు పూర్తి కాకముందే టోల్ ప్లాజా ఎలా ప్రారంబిస్తారని ప్రశ్నించారు.అనంతరంటోల్ వసూళ్లలను గ్రామస్తులు అడ్డగించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో సర్వీస్ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని పొలాలకు వెళ్లడానికి రస్తా ఏర్పాటు చేయకుండా వదిలేసారని కాంట్రాక్టర్లకు నేషనల్ హైవే అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని సర్పంచ్ రామస్వామి, ఎంపిటిసి అరుణ, మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య, టిడిపి నాయకులు సురేష్, తెలుగు యువత అధ్యక్షుడు కరీం బాషా ఆధ్వర్యంలో టోల్ ప్లాజా వద్ద వాహనాలను అడ్డుకొని రాస్తారోకో నిర్వహించామన్నారు. గొడవ పెద్దగా కావడంతో నేషనల్ హైవే పిడి పద్మ సంఘటన స్థలాని కి చేరుకొని రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్తులతో మాట్లాడగా వారు వినిపించకపోవడంతో ఆత్మకూరురూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై సురేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. రోడ్డు పూర్తిగా ఒకే వైపు వెళ్ళిందని ఇంకోవైపు నిర్మాణాలకి డబ్బులు పడ్డ వాటిని వదిలేసి ఒకవైపు మాత్రమే సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి మరోవైపు వదిలేసారని డబ్బులు పడ్డ వాటిని వదిలేసి డబ్బులు పడని వారికి స్థలాలు ఇవ్వమంటే ఎలా ఇస్తారని అన్నారు దీనికి నేషనల్ హైవే పిడి పద్మ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు వేయడానికి స్థలం ఇప్పించాలని గ్రామస్తులను కోరగా అన్ని గ్రామాలలో ఆయా గ్రామస్తులను పిలిపించాలని అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు కూల్చకుండా వారి దగ్గర నుండి ఏమైనా ముట్టాయా అని అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. తప్పును కప్పిపించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సిఐ సురేష్ కుమార్ రెడ్డి నేషనల్ హైవే అధికారులతో చర్చించి 10 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అంతవరకు టోల్ ప్లాజా కానీ రహదారుల నిర్మాణానికి కానీ అడ్డు చెప్పరాదని సీఐ గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు స్వాములు, మాజీ ఎంపిటిసి రామేశ్వరమ్మ,బుడ్డన్న గౌడ్, హుస్సేన్ భాష, బషీర్ అహ్మద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువజన ఉత్సవాలలో యువత ప్రతిభ చాటాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి, సెట్కూరు అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** యువజన ఉత్సవాలలో యువత ఉత్సహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఉత్సవాలు అద్భుత వేదుకగా నిలుస్తాయని అన్నారు. 15 నుంచి 29 ఏళ్ళ మధ్య వయస్సు గల యువతి, యువకులు తమ సృజనాత్మకతను చాటుకోవాలని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతానికై సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈనెల 29న నంద్యాల రామకృష్ణా డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు 7 విభాగాలలో నిర్వహించబడతాయని అన్నారు. సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయి విజేతలు జాతీయ స్థాయికి ఎంపిక అవుతారని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. అక్టోబర్ 29న ఉదయం 9 గంటలలోపు కళాశాలలో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. వివరాలకు 9292207601, 8328181581 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్ధన్‌రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, సెట్కూరు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజ స్థంభ ప్రతిష్ట



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన పూరాతన వీరభద్ర స్వామి ఆలయంలో వద్ద ధ్వజస్థంబ ప్రతిష్టా వేడుకలు గత మూడు రోజులుగా జరుగుతున్నాయి. శుక్రవారం ఏకాదశి పర్వదినం రోజున ధ్వజస్థంబ శిఖర ధ్వజ ప్రతిష్టా వేడుకలు అర్చకులు ప్రవీణ్ శర్మ, ధరణిధర శర్మ, మోహన కృష్ణ, శివకుమార్‌ల ఆధ్వర్యంలో శాస్త్ర బద్దంగా నిర్వహించారు. బుధవారం నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రహోమం, నవగ్రహ, మూలమంత్ర హోమాలు నిర్వహించారు. ధ్వజస్థంబానికి జలాధివాసం, ధాన్యాదివాసం చేయించారు. ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంతో కార్యక్రమం ముగించారు. గ్రామస్థులు నాగుల వీరారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు కార్యక్రమ ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఈ వేడుకలను తిలకించడానికి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పాల్గొన్న భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## విద్యుత్ సంస్థలలో ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలి – సీఐటీయు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

విద్యుత్ సంస్థలలో ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కార్యదర్శి శ్రీనివాసులు మట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నాయని అన్నారు. కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ప్రభుత్వమే విద్యుత్ రంగ సంస్థలను నడపాలని అన్నారు. ఇప్పటికే పని చేస్తున్న కార్మికులందరినీ సంస్థలలో విలీనం చేసి నేరుగా వేతనాలు చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడితే ఉద్యమబాట తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు నరసింహ, వెంకటాద్రి, కుమార్‌స్వామి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి....)

**1. వలస అనేది ఈ క్రింది వానిలో ఉంటుంది.**
1. మానవులు 2. జంతువులు
3. పక్షులు
4. సముద్రజీవరాసులు
ఎ. 1 మాత్రమే బి. 2,3 మాత్రమే
సి. 1,2 మాత్రమే డి. 1,2,3,4

**2. వలసలను ప్రభావితం చేసే అంశాలను ఎన్ని రకాలుగా చెప్పవచ్చు?**
ఎ. 2 బి. 3
సి. 4 డి. 5

**3. వలసల ప్రభావితం గూర్చి వివరించిన వారిలో ప్రముఖులు ఎవరు?**
ఎ.లూయిస్ బి.వీక్ లీ
సి. లీ డి. పైవన్నీ

**4. క్రింది వాటిలో వలసలను ప్రోత్సహించే అంశాలు ఏవి?**
ఎ. మూలస్థానానికి నగరాలు దగ్గరగా ఉండటం
బి. గమ్యస్థానంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటం.
సి. గమ్యస్థానంలో సహాయం చేసే బంధువులు, స్నేహితులు ఉండటం.
డి. పైవన్నీ

**5. వలసలకు గల కారణాలను స్థూలంగా ఎన్ని విధాలుగా చెప్పవచ్చు?**
ఎ. 2 బి. 3
సి. 4 డి. 5

**6. వలసలకు ప్రధాన కారణం ఏది?**
ఎ. ఆర్థిక కారణాలు
బి. భౌగోళిక కారణాలు సి. జనాభా
డి. రాజకీయ పరిస్థితి

**7. వలసలలో ప్రధానంగా దీనిపాత్ర ఎక్కువ?**
ఎ. స్త్రీలలో కంటే పురుషులలో ఎక్కువ
బి. పట్టణాలలో కంటే గ్రామాలలో ఎక్కువ
సి. ఉన్నత వర్గాల కంటే అట్టడుగు వర్గాలలో ఎక్కువ
డి. పైవన్నీ

**8. వలసలలో ఆర్థికేతర కారణాలలో ప్రధానమైనవి ఏవి?**
1. భౌగోళిక కారణాలు 2. జనాభా వృద్ధి
3. సాంఘిక కారణాలు
4. సాంస్కృతిక కారణాలు
5. రాజకీయ కారణాలు
ఎ. 1,2 బి. 3,4
సి. 1,2,3,4 డి. 1,2,3,4,5

**9. కరువులు, కాటకాలు, వరదలు, భూకంపాలు మొదలగు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఏర్పడే దుర్భిక్ష వలసకు గల కారణాలు ఏవి?**
ఎ. సాంఘిక కారణాలు
బి. రాజకీయ కారణాలు
సి. భౌగోళిక కారణాలు
డి. పైవన్నీ

**10. విద్యా, వివాహం, కులం, మతం, జాతి మొదలగునవి ఏ రకమైన వలసల కారణాల క్రిందకు వస్తాయి?**
ఎ. జనాభా బి. సాంఘిక
సి. సాంస్కృతిక డి. బి & సి

**11. గ్రామీణ ప్రాంత వలసలకు కారణాలు ఏవి?**
ఎ. కులపరమైన సంఘర్షణలు
బి. మతపరమైన సంఘర్షణలు
సి. గ్రామీణ రాజకీయ అస్థిరత
డి. పైవన్నీ

**12. ఈ క్రింది వాటిలో వలసలకు కారణం కానిది ఏది?**
ఎ. జనాభా పెరుగుదల
బి. ఆర్థిక వైవిధ్యం
సి. సాంఘిక అశాంతి
డి. అధిక ఆదాయ వనరులు



## వలస - నష్టాలు

**13. వీక్ లీ ఆర్థిక వేత్త ప్రకారం క్రింది వాటిలో వలస ప్రభావం చూపేవి ఏవి?**
ఎ. గమ్యస్థానంలో అధిక ఉపాధి, అధిక ఆదాయం, అధిక జీవన ప్రమాణం
బి. మూలస్థానంలో అల్ప ఉపాధి, అల్ప ఆదాయం, అల్ప జీవన ప్రమాణం
సి. దళారీ వ్యవస్థ
డి. పైవన్నీ

**14. వలసలు అనేవి**
ఎ. జాతీయంగా ఉంటాయి
బి. అంతర్జాతీయంగా ఉంటాయి
సి. స్థానికంగాఉంటాయి
డి. పైవన్నీ

**15. క్రింది వానిలో వలసలకు కారణాలు ఏవి?**
ఎ.వివిధ సంస్కృతుల మధ్య అసమతౌల్యత
బి. వివిధ ప్రాంతాల మధ్య సౌకర్యాల వైవిధ్యం
సి. సామాజిక అస్థిరత
డి. పైవన్నీ

**16. ఒక భౌగోళిక యూనిట్‌కు మరొక భౌగోళిక యూనిట్‌కు మధ్య జరిగే గమనాన్ని వలస అని నిర్వచించినది ఎవరు?**
ఎ. యుఎన్ఓ బహుభాషా నిఘంటువు
బి. బోగే
సి. వీక్ లీ డి. లీ

**17. వలసలు, సామాజిక వ్యవస్థలు అనేవి**
ఎ. పరస్పర వ్యతిరేఖం
బి. పరస్పర ఆధారం సి. రెండూ ఒకటే
డి. ఏదీకాదు

**18. 1947 దేశ విభజన సమయంలో జరిగిన వలసను ఏమంటారు?**
ఎ. రాష్ట్రాల మధ్య వలస బి. జాతీయ వలస
సి. అంతర్జాతీయ వలస డి. స్థానిక వలస

**19. ప్రకృతి వైపరిత్యాల, వాతావరణంలో మార్పు వలన జరిగే వలసలకు గల కారణం ఏది?**
ఎ. రాజకీయ పరిస్థితి
బి. ఆర్థిక కారణాలు
సి. భౌగోళిక కారణాలు
డి. పైవన్నీ

**20. వలసలకు గల కారణాలను స్థూలంగా ఏ విధంగా వర్గీకరించవచ్చు?**
ఎ. ఆర్థిక, ఆర్థికేతర కారణాలు
బి. ఆర్థిక, రాజకీయ కారణాలు
సి. సాంఘిక, సాంస్కృతిక కారణాలు
డి. ఆర్థిక, సామాజిక కారణాలు

**21. క్రిందివానిలో వలసలకు గల కారణాలు ఏవి?**
ఎ. మూలస్థానంలో సౌకర్యాల కొరత
బి. మూలస్థానంలో ఉపాధికొరత
సి. గమ్యస్థానంలో అధిక వేతనాలు
డి. పైవన్నీ

**22. వలసల ప్రభావం గూర్చి వివరించిన విక్ లీ**
ఎ. భౌగోళిక శాస్త్రవేత్త
బి. ఆర్థిక వేత్త
సి. తత్వవేత్త డి. రచయిత

**23. వలసకు గల ఆర్థికేతర కారణాలు ఏవి?**
ఎ. భౌగోళిక కారణాలు
బి. సాంఘిక కారణాలు
సి. సాంస్కృతిక కారణాలు
డి. పైవన్నీ

**24. వలసలు అనేవి**
ఎ. జాతీయ వలసల కంటే అంతర్జాతీయ వలసలు ఎక్కువ
బి. బాహ్య వలసల కంటే అంతర్గత వలసలు ఎక్కువ.
సి. అన్ని వలసలు దాదాపు సమానం
డి. ఏదీకాదు

**25. అంతర్జాతీయ వలసలో ప్రమాదమైనది ఏది?**
ఎ. ఆదాయ అసమానతలు బి. అసౌకర్యాలు
సి. దళారీవ్యవస్థ డి. అసహనం

**26. ఒక సం. కాలంలో ఒక ప్రాంతంలో 1000 మంది జనాభాకు వలస వచ్చినవారు వలస వెళ్ళిన వారి సంఖ్యను ఏమంటారు?**
ఎ. వలసరేటు బి. నికర వలస రేటు
సి. బాహ్య వలస రేటు డి. ఎ & బి

**27. వలస చట్టాలు/సూత్రాలలో ప్రముఖులలో ప్రథమ వ్యక్తి ఎవరు?**
ఎ. రావెన్ స్టిన్ బి. టి. తొడారో
సి. లూయిస్ డి.జెలిన్ స్కి

**28. ఈ క్రింది వారిలో ఎవరు వలస నమూనాలను రూపొందించారు?**
ఎ. రావెన్ స్టిన్ బి. లూయిస్ & ఫుల్జ్
సి. జెలిన్ స్కీ డి. పై అందరూ

**29. రావెన్ స్టెయిన్ ఏ దేశానికి చెందిన భౌగోళిక శాస్త్రవేత్త?**
ఎ. అమెరికా బి. బ్రిటన్
సి. జర్మనీ డి. ఆస్ట్రేలియా

**30. రావెన్ స్టెయిన్ ఏ అంశాలను ఆధారంగా తీసుకొని వలస సూత్రాలను రూపొందించారు?**
ఎ. ప్రేరణ బి. దూరం
సి. కూర్పు డి. పైవన్నీ

**31. ఒక భౌగోళిక యూనిట్‌కు మరొక భౌగోళిక యూనిట్‌కు మధ్య జరిగే గమనాన్ని ఏమంటారు?**
ఎ. వలస బి. వలస రేటు
సి. నికర వలస డి. అంతర వలస

**32. రావెన్ స్టెయిన్ ఎన్ని వలస సూత్రాలను రూపొందించారు?**
ఎ. 8 బి. 9
సి. 10 డి. 11

**33. వలస నమూనాను జెలిన్ స్కి ఎన్ని దశలలో సూచించారు?**
ఎ. 2 బి. 3
సి. 4 డి. 5

**జవాబులు :**
1)డి, 2)ఎ, 3)బి, 4)డి, 5)ఎ, 6)ఎ, 7)డి, 8)డి, 9)సి, 10)డి, 11)డి, 12)డి, 13)డి, 14)డి, 15)డి, 16)ఎ, 17)బి, 18)సి, 19)సి, 20)ఎ, 21)డి, 22)బి, 23)డి, 24)బి, 25)సి 26)ఎ, 27)ఎ, 28)డి, 29)ఎ, 30)డి, 31)ఎ, 32)డి, 33)సి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

### 2,570 జూనియర్ ఇంజినీర్ ఖాళీలు భర్తీ

2,570 జూనియర్ ఇంజినీర్, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్, కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్ ఖాళీలు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు ఆర్ఆర్‌బీ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 31, 2025వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, గోరఖ్‌పూర్, జమ్ము , శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం.. ఆర్ఆర్‌బీ రీజియన్లలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. అయితే ఇందుకు సంబంధించిన వివరణాత్మక నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది. అందులో అర్హతలు, దరఖాస్తు విధానం, విభాగాల వారీగా ఖాళీలు, రిజిస్ట్రేషన్ ఫీజు, ఎంపిక విధానం, సిలబస్, రాత పరీక్ష తేదీలు వంటి ఇతర పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. తాజాగా ఇందుకు సంబంధించిన షార్ట్ నోటీస్‌ను ఆర్ఆర్‌బీ విడుదల చేసింది. ఇందులో ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయోపరిమితి జనవరి 1, 2026 నాటికి 18 నుంచి 33 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొంది. ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు ప్రక్రియ అక్టోబర్ 31, 2025 నుంచి ప్రారంభమవుతుంది. నవంబర్ 30, 2025వ తేదీ వరకు దరఖాస్తు విధానం కొనసాగుతుంది. ఎంపికై వారికి నెలకు రూ.35,400 నుంచి ప్రారంభ వేతనం ఉంటుంది. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ https://rrbsecunderabad.gov.in/లో చెక్ చేసుకోవచ్చు.

# కొళాయిపైప్‌లీకేజి దుర్గంధంలో రహదారి


కొళాయి పైపు లీకేజి తో స్మశానంకు వెళ్లే రహదారి

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** రెండు సంవత్సరాలుగా పైపులీకేజీ తో రహదారి మురుగు నీటితో నిండి రాకపోకలకు పరిశుభ్రతకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల పరిధిలోని కంబదహల్ గ్రామంలో స్మశానకువెళ్లే దారిలో కొళాయి పైపు లీకేజీ అయి సంవత్సరాలు గడుస్తున్నా లీకేజీ ఆగడం లేదనీ నాసిరకంగా లీకేజి మరమ్మతుల పనులతో సమస్య మొదటికే వచ్చిందని అనివాపోయారు.స్పందన అని,పిజిఆర్ఎస్ అని ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఫిర్యాదు చేశామని అయినప్పటికీ గ్రామ అధికారులు ఈసమస్యపై నాసిరకంగా మరమ్మతుల పనులు చేయడంతో ఒక్కరోజులోనే లీకేజీ అవుతుందని లీకేజి కాకుండా మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్షం చూపుతున్నారని కాలనీవాసులు వాపోయారు.పైపు లీకేజితో రహదారి మురుగు నీటితో నిండి రాకపోకలకు ఆటంకంగా మారిందని,మురుగు నీటితో పారిశుధ్యంతో రహదారి అద్వానంగా మారి దుర్గంధం వస్తుందని తెలిపారు.రోజువందల మంది ఇదే రహదారిలో పొలాలకు, వాము దొడ్లకు మురుగునీటిలో నడవాల్సిన వస్తుందని ఇప్పటికైనా లీకేజి శాశ్వత మరమ్మతులు చేయాలనీ ఆకాలనీవాసులు వాపోయారు.

# ఘనంగా రాజవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కెడిసిసి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి తనయుడు మాజీ ఎంపిపి స్వర్గీయ రాజవర్ధన్ రెడ్డి 47వ జయంతి వేడుకలను టిడిపి నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన టిబిపి క్యాంపు కార్యాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు అధ్యక్షతన డి రాజవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను టిడిపి నేతలు ఘనంగా జరుపుకుని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, గంగాధర్ నాయుడులు మాట్లాడుతూ మంచికి మానవత్వానికి మారుపేరుగా నిలిచి డా రాజవర్ధన్ రెడ్డి ప్రేమ ఆప్యాయతకు అనురాగానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. రాజవర్ధన్ రెడ్డి చేసిన సేవలను ప్రతిఒక్కరు స్మరించుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పలువురు కోరారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పేదలకు చీరలను పంపిణీ చేశారు. స్నేహ వృద్ధాశ్రమంలో వృద్దులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోరంట్ల మధు, పాలకుర్తి విజయ్ యాదవ్, బలరాం, సురేంద్ర, గోపాల్ నాయుడు, రవి గౌడ్, బోయ మధు తదితరులు పాల్గొన్నారు.


రాజవర్ధన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

# ప్రధాని మోదీని కలిసిన బి.వి సుబ్బారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:**

భారత ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనలో భాగంగా శ్రీశైలంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు బి.వి సుబ్బారెడ్డి ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నూకల సుధాకర్ ఆధ్వర్యంలో వారు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఉపాధ్యాయురాలిగా వెళ్ళిన పీఎస్‌కు ఘన సత్కారం


ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లె గ్రామ పంచాయతీ సెక్రటరిగా పని చేస్తూ ఉపాధ్యాయురాలిగా ఎంపికై వెళ్తున్న లక్ష్మి ప్రసన్నను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం గ్రామంలో తెలుగుగంగ కాలువ డైరెక్టర్ క్రాంతికుమార్, నాయకులు శ్రీనివాసులు, నవగ్రహ ఆలయ నిర్వాహకులు మస్తాన్‌రావులు ఆమెను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందించారు. మహానంది మండలంలో మహానంది, ఆర్ఎస్ గాజులపల్లె గ్రామాలలో పంచాయతీ సెక్రటరిగా పని చేస్తున్న లక్ష్మి ప్రసన్న రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీలో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించారు. ఆమెకు కర్నూలు జిల్లాలో ఉద్యోగ బాధ్యతలు ఇవ్వడంతో పంచాయతీ సెక్రటరీగా రిజైన్ చేసి ఉపాధ్యాయురాలిగా వెళ్ళారు. ఆమె సేవలను పలువురు కొనియాడారు.

# సిపిఆర్ గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:**

అత్యవసర సమయంలో గుండెపోటుతో ఇబ్బందిపడుతున్న వ్యక్తులకు సిపిఆర్ చేసి వారి ప్రాణాలను కాపాడవచ్చుని, కావున ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని స్టాఫ్‌నర్స్ మల్లికార్జున, ఆరోగ్య విద్యాబోధకుడు రాఘువేంద్రగౌడ్, ఫార్మసిస్ట్ శ్రీనులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్యాపిలి ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రజలకు సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ గ్రామాల్లో ఎక్కడైనా మనకు తెలియని వారైనా, తెలిసిన వారైనా స్ప ృహ కోల్పోయి పడిపోయినప్పుడు సిపిఆర్ చేస్తే మనిషి బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

# నంద్యాలలో ఘనంగా ప్రపంచ అనస్థీషియా దినోత్సవం

**-వైద్య రంగ పురోగతిలో అనస్థీషియా వైద్యులదే కీలక పాత్ర: డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని గురువారం రాత్రి ఇండియన్ అనస్థీషియా సొసైటీ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల సహకారంతో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ అనస్థీషియా సొసైటీ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ రాజంపేటకు చెందిన డాక్టర్ బాలరాజు, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు లు విశిష్ట అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నంద్యాలలో ఉన్న అనస్థీషియా వైద్యులు అనస్థీషియా పితామహుడు విలియం థామస్ గ్రీన్ మార్టన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1846 అక్టోబర్ 16వ తేదీ అమెరికా మాసచూసేట్స్ నగరంలో విలియం థామస్ గ్రీన్ మార్టన్ మొట్టమొదటిసారిగా మత్తుమందు అనస్థీషియా ఇచ్చి ఆపరేషన్ చేయడం జరిగిందని అందువలన అక్టోబర్ 16 ప్రపంచవ్యాప్తంగా అనస్థీషియా దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తెలిపారు.డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో దాదాపు 30 మంది అనస్థీషియా వైద్యులు సేవలు అందిస్తున్నారని తద్వారా ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాలలోనే ప్రజలు చేయించుకోవడానికి ఆస్కారం ఏర్పడిందన్నారు.డాక్టర్ బాలరాజు, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ అనస్థీషియా రంగంలో వచ్చిన వినూత్న మార్పులు,ఉపయోగిస్తున్న అధునాతన పరికరాలు వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావితం చేసిందన్నారు.ఈ సందర్భంగా నంద్యాల మొట్టమొదటి అనస్థీషియా వైద్యులు డాక్టర్ రవికృష్ణ, సీనియర్ అనస్థీషియా వైద్యులు శాంతిరాం వైద్య కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ శేష ఫణి, డాక్టర్ మధుసూదన రెడ్డి, మహిళా అనస్థీషియా వైద్యులలో సీనియర్ అయిన డాక్టర్ మాధవీ లను ఐఎంఏ నంద్యాల శాఖ తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా" ఆపరేషన్ థియేటర్ బయట అనస్థీషియా వైద్యుల పాత్ర" పై డాక్టర్ నాగరాజా రెడ్డి,"అనస్థీషియా రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై " డాక్టర్ రవితేజ మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. సదస్సులో ప్రసంగించిన వీరికి ఐఎంఎ నంద్యాల జ్ఞాపికలు ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తల్లిదండ్రులకు ఎస్.ఐ అప్పగింత



తల్లిదండ్రులకు విద్యార్థులను అప్పగించిన ఎస్.ఐ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సిటికి చెందిన తప్పిపోయిన విద్యార్థులను మంత్రాలయం మండల కేంద్రంలో తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకొంది. మంత్రాలయం ఎస్.ఐ శివాంజల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు సిటికి చెందిన క్రైస్ట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు విశాల్, రంజిత్, తనీష్‌లు తమ ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా బెంగుళూరు బస్టాండులో ధర్మస్థలి లేదా చెన్నైకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ రాత్రి మంత్రాలయం బస్సు ఎక్కి తెల్లవారుజామున 5గంటలకు బస్టాండులో దిగారు. బస్టాండు నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి సర్కిల్ చేరుకొని ఏడుస్తుండగా, డ్రైవర్ నాగేశ్వరరెడ్డి ఎందుకు ఏడుస్తున్నారని విషయం అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ నాగేశ్వరరెడ్డి విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి ఎస్.ఐ శివాంజల్‌కు అప్పగించారు. ఎస్.ఐ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బెంగుళూరు నుంచి తల్లిదండ్రులు మంత్రాలయంకు చేరుకున్నారు.విద్యార్థులను, తల్లిదండ్రులైన మోహన్ కుమార్, చిన్నప్ప, రాజయ్యలకు అప్పగించారు. విద్యార్థుల తల్లిదండ్రులు డ్రైవర్ నాగేశ్వరరెడ్డికి ఎస్.ఐ శివాంజల్‌కు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి అనాగరికం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారత ప్రధాన న్యాయ స్థానం సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి అనాగరికమని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న అన్నారు. శుక్రవారం న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పైన జరిగిన దాడిని ఖండిస్తూ మందాకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆద్వర్యంలో బండిఆత్మకూరు బస్టాండ్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నంద్యాల - ఆత్మకూరు ప్రధాన రహదారిపై బండిఆత్మకూరు బస్టాండ్ నందు జస్టిస్ గవాయ్‌పై దాడిని నిరిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బండిఆత్మకూరు బస్టాండ్ నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయంకు చేరుకొని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న మాట్లాడుతూ అక్టోబర్ 7వ తేదీన చీఫ్ జస్టిస్ గవాయ్‌పైన దాడి అనాగరికమని, ఇది ఒక దళిత వ్యక్తిపైన జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థపైన జరిగిన దాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వారు, వారి వెనుకాల ఉన్న శక్తులు ఎవరైనా వారందరికీ శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, నాగన్న, తిరుపతి, దశరథుడు, తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# చీఫ్ జస్టీస్ బిఆర్.గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి పులి కేశవయ్య**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బిఆర్.గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ప్యాపిలి మండల ఇంచార్జ్, ఎంఎస్‌పి జిల్లాప్రధాన కార్యదర్శి పులి కేశవయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మంద కృష్ణమాదిగ ఆదేశాలనుసారం, ఎమ్మార్పిఎస్ ప్యాపిలి మండల అధ్యక్షులు ఆర్.విజయ్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి వెనకున్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర్య దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీతో వెళ్ళి తహశిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహశిల్దార్ భారతికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణమాదిగ, మండల అధ్యక్షులు రెడ్డిపోగు విజయకుమార్‌మాదిగ, జిల్లా, మండల ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం। 18 అక్టోబరు 2025

# ప్రధానమంత్రి శ్రీశైల పర్యటన విజయవంతం

**– జిల్లా కలెక్టర్ రాజకుమారిని అభినందించిన సీఎం**


కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీశైలం పుణ్యక్షేత్ర పర్యటన విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ రాజకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి నంద్యాల, కర్నూలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రధానమంత్రి పర్యటనకు సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ చాంబర్ నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజ కుమారి మాట్లాడుతూ పీఎం పర్యటనను ఎస్ఓపీ మార్గదర్శకాలకు అనుగుణంగా సాఫల్యవంతంగా నిర్వహించామని తెలిపారు. సున్నిపెంట హెలిప్యాడ్ నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్ వరకు 10.2కి.మీ అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. హెలిప్యాడ్ పరిసరాలు, శివాజీ స్ఫూర్తి కేంద్రం, నందిగుడి సర్కిల్, అటవీ శాఖ రెస్క్యూ బృందాలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. ప్రాచీనమైన శ్రీశైల క్షేత్రం మహిమకు భంగం కలగకుండా ఆలయం ఆధ్యాత్మి క వాతావరణం నిలుపుకునేలా తక్కువ మోతాదులో పుష్పాలతో అలంకరణ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కెండో జ్యోతిర్లింగం, శక్తిపీఠం అయిన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక ఉల్లాసంతో నిండిపోయారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి నాయకత్వంలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అలాగే వివిధ శాఖల పనితీరు సమర్థవంతంగా పనిచేసిందని ఆయన ప్రశంసించారు.

### అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా..

# విక్రయించినా చర్యలు తప్పవు..!

**:– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా..విక్రయించినా అటువంటి వారిపై పేలుడు పదార్థాల చట్టం కింద చర్యలు తప్పవని..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ డివిజన్‌లలో టపాసులు విక్రయాలు జరిగే ప్రాంతాలలో జాగ్రత్తలు, సూచనలు పాటించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ టపాసులు విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. ఎక్కడైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తుంటే వెంటనే 112కు లేదా 100కు సమాచారం అందించాలని తెలిపారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నేడు ఉద్యోగ మేళా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతి, యువకులకు బహుళ జాతి కంపెనీలైన స్కైక్రెన్ గ్రూప్ ఆధ్వర్యంలో రామకృష్ణా డిగ్రీ కళాశాలలో శనివారం ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2020– 2025 మధ్య ఏదైనా డిగ్రీ చేసిన వారు అర్హులని అన్నారు. అలాగే తమ కళాశాలలో చివరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సెమిస్టర్ ఇంటర్ షిప్ చేయుటకు అవకాశం ఉంటుందని అన్నారు. ఏడాదికి రూ. 1.7 లక్షల నుంచి రూ. 1.8 లక్షల వరకు జీతం ఉం టుందని అన్నారు. 18వ తేదీ ఉదయం 9 గంటలకు రామకృష్ణా డిగ్రీ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, మేనేజర్ ప్రగతి రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి కుమార్, పాల్గొన్నారు.

# అర్జున్ కుటుంబానికి విద్యుత్ శాఖ రూ.5లక్షలు పరిహారం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మోడీ జీఎస్‌టి సభ ప్రాంగణంలో విద్యుత్ తీగలు తగిలి మృతిచెందిన అర్జున్ కుటుంబానికి శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు పరిహారం కింద రూ. 5లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందచేశారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని మునగాలపాడు గ్రామానికి చెందిన మల్లికార్జున, రాణి దంపతుల కుమారుడు అర్జున్ గురువారం ప్రధాని మోడీ సభ ప్రాంతంలో కరెంటు తీగలు తగిలి చనిపోయిన సంఘటన పాఠకులకు విధితమే. ఈ విషయమై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు రూ. 5లక్షల చెక్కును కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కణిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్‌సి ప్రదీప్ కుమార్‌ల చేతుల మీదుగా చెక్కును అందచేశారు.



# నంద్యాల సర్వజన ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు శంకుస్థాపన

**– ప్రజలకు మరింత మెరుగైన వైద్యం**
**– రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**


క్రిటికల్ కేర్ యూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్రిటికల్ కేర్ యూనిట్‌కు ఈ రోజు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అందులో భాగంగానే మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక వైద్య సౌకర్యాలను జిల్లా కేంద్రమైన నంద్యాలలో అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. ఈనూతన క్రిటికల్ కేర్ యూనిట్ అందుబాటులోకి వస్తే అత్యవసర చికిత్స అవసరమయ్యే రోగులకు మెరుగైన వసతులు, ప్రత్యేక చికిత్సలు ఇక్కడే అందించడానికి అవకాశం ఉంటుందని తద్వారా స్థానిక ప్రజలు మెరుగైన వైద్య సేవలు కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుందని వివరించారు. ఈ క్రిటికల్ కేర్ యూనిట్‌ను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ సోహైల్, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాబి, ఖండే శ్యామ్ సుందర్‌లాల్, మాజీ కౌన్సిలర్ శంకర్, పబ్బతి వేణు, బ్యాంకు తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు


బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** గతంలో దేశంలోని 100 వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కార్యక్రమం చేపట్టిన కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం ఆకార్యక్రమం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించిన ప్రధానమంత్రి ఇప్పుడు కర్నూలు సభలో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ అమలుపై ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం సీమ వాసులకు తీవ్ర నిరాశ కలిగించిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా ప్రజలపై భారంగా జీఎస్టీ పన్నులు విధించిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా స్వల్ప పన్ను తగ్గింపును ప్రజలకు లాభంగా ప్రదర్శిస్తూ జీ ఎస్టీ 2 వారోత్సవ ప్రారంభోత్సవ సభ ద్వారా పీఎం ప్రచారం చేయడం ప్రజలను మోసపరిచే ప్రయత్నంగా ప్రజలు భావిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని వినియోగించుకోవడం ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి మరింత భారంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన మూడు ప్రధాన తప్పిదాల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ రాజధానిని పదేళ్ళ పాటు కొనసాగించకుండా తొందరపడి అమరావతికి తరలించడం, కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును రాష్ట్రం స్వయంగా చేపట్టడం, రాష్ట ఆర్థిక పరిస్థితికి మించి సంక్షేమ పథకాలు చేపట్టడం ఈ నిర్ణయాల కారణంగా రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా చిన్నచిన్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగించలేని స్థితి ఏర్పడిందని బొజ్జా పేర్కొన్నారు. లక్షలాది ప్రజల ఆకాంక్ష అయిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ మెడికల్ సైన్స్‌లను రాయలసీమలో ఏర్పాటుపై ప్రకటన రాకపోవడంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాయలసీమ పట్ల చిత్తశుద్ధి లేదని మరో సారి బహిర్గతం అయిందని బొజ్జా వివరించారు. సీమ అభివృద్ధి పట్ల ప్రధానమంత్రి నుంచి ఏ విధమైన ప్రకటన రాకపోవడం ప్రజల్లో తీవ్ర నిరాశ కలిగించిందని బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు.

# రాఘవేంద్రుని సన్నిధిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు


రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు మంత్రాలయంకు విచ్చేశారు. ఆయనకు శ్రీ మఠం సిబ్బంది ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. ఆయన గ్రామ దేవత మాంచాలమ్మను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మంత్రాలయం నుంచి మాధవరం గ్రామానికి వెళ్లి టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఇంటికెళ్లి అల్పాహారం విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డిలు శాలువ కప్పి రాఘవేంద్రస్వామి మెమోంటోను అందజేశారు. ఆయన వెంట టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, పన్నాగ వెంకటస్వామి, గోపాల్‌రెడ్డి, ఉలిగయ్య, లక్ష్మయ్య, రామిరెడ్డి, వెంకటేష్, పవన్ కుమార్, పాలిశివ, పాలి వీరేష్, కేశన్న, తదితరులు ఉన్నారు.

# ఒకే కళాశాలలో ముగ్గురు మృత్యు ఒడి..!!

★ఒకరు హృద్రోగంతో కళాశాలలోనే తనువు చాలించారు
★ఇద్దరు విద్యార్థులు గాజులదిన్నె ప్రాజెక్టులో గల్లంతు
★ఉదయ్ శవం లభ్యం .. కళాశాల విద్యార్థుల్లో కలకలం
★సంతపం .. సెలవు ప్రకటించిన కళాశాల


ఉదయ్‌కుమార్ మృతదేహం లభ్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు మండలం ఎర్ర కోట ప్రాంతంలో ఉన్న కళాశాలలోని విద్యార్థులు ఒకే రోజు ముగ్గురు మృత్యు ఒడికి చేరుకున్నారు. ముగ్గురూను ఎమ్మిగనూరు పట్టణ నివాసితులే.. కావడంతో ఎమ్మిగనూరులోని మూడు కుటుంబాల్లో విషాదం అలుముకుంది.. హృద్రోగంతో రహెమాన్ అనే బిటెక్ విద్యార్థి కళాశాలలో మృతి చెందగా, చెన్నారెడ్డి, ఉదయ్‌కుమార్‌లు గోనెగండ్ల మండలం గాజులదిన్నె ప్రాజెక్టులో వదిలిన వరదనీటిలో గల్లంతు అయ్యారు. చెన్నారెడ్డి వవంను గురువారం వెలికి తీయించిన అధికారులు, ఉదయ్‌కుమార్ శవం కొసం చీకటి పడేవరకు గాలించిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే మండల తాశీల్దార్ రాజేశ్వరి శుక్రవారం ఉదయం గజీతగాళ్ల సమాయంతో ఉదయ్‌కుమార్ మృతదేహాన్ని గాలించి చివరకు వెలికి తీయించారు. ఇలా కళాశాలలో ఒకే రోజు ముగ్గురు విద్యార్థుల మరణవార్త విన్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. తమతోపాటు చదువులు కొనసాగిస్తున్న తోటి విద్యార్థులకు ఎందుకీలా జరిగిందని కలకలంగా విద్యార్థులు ఆందోలనకు గురి అయ్యారు. అయితే కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ మరణించిన విద్యార్థుల కుటుంబ సభ్యులతో సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం విద్యార్థుల ఆత్మకు శాంతికలగాలని కోరుతూ మౌనంపాటించి సంతాపం వ్యక్తం చేశారు.